గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.రాజా ఎలాంగో

క్రిమినల్ అప్పీల్ నెంబరు.753/2016

తీర్పు:

1. మొదటి అదనపు సెషన్స్ జడ్జి, ఖమ్మం వారు తేది.23-07-2015 నాడు క్రిమినల్ అప్పీలు సంఖ్య.180/2014లో ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకముగా , ఫిర్యాది ఈ అప్పీలును దాఖలు చేసారు.

2. ఫిర్యాది కేసు ఈ క్రింది విధముగా ఉన్నది.

అప్పీలుదారు-ఫిర్యాది, 2వ ప్రతివాది-నిందితులు ఇరువురు సుపరిచితులే.అట్టి పరిచయంతో ముద్దాయి తన కుటుంబ అవసరాల నిమిత్తం, అప్పీలుదారుని సంప్రదించి 06/08/2010 తేదిన రూ.70,000/- మొత్తాన్ని అప్పుగా తీసుకున్నాడు.సంవత్సరము ఒక్కోంటికి 24 శాతం వడ్డీతో సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి అంగీకరించి అప్పీలుదారు పేరిట ప్రామిసరీ నోటీసు వ్రాసి ఇవ్వడమైనది.ఆ తర్వాత, అప్పీలుదారు అడిగినందున, సదరు అప్పు విముక్తి కోసం, ఖమ్మం, భద్రాది కొ ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ గాంధీ చౌక్ శాఖ,ఖమ్మం పేరిట రూ.90,000/- 26.10.2011 నాటి ఒక చెక్కును ముద్దాయికి ఇవ్వడం జరిగింది.సదరు చెక్ ను బ్యాంక్ లో వేసినపుడు, సరిపడ నిధులు లేనందున చెక్ ను అంగీకరించలేదు.అప్పుడు అప్పీలుదారు-ఫిర్యాది ముద్ధాయికి 28/01/2012నాడు ఒక లీగల్ నోటీసును జారీ చేసారు.అయితే ముద్దాయి మొత్తాన్ని చెల్లించడానికి విఫలుడైనాడు.కావున, అప్పీలుదారు- ఫిర్యాది ముద్దాయిపై ప్రైవేట్ ఫిర్యాదును దాఖలు చేసెను.ప్రత్యేక జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, ఖమ్మం సి.సి.సంఖ్య.756/2013గా కేసును చేపట్టారు.

3. నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ సెక్షన్ 138 క్రింద, నిందారోపణన నిమిత్తం ట్రయల్ కోర్టు ముద్దాయిని విచారించింది. దీని కోసం అతను నేరాన్ని అంగీకరించలేదు. మరియు తనను విచారించాలని వేడుకోనెను.

4. విచారణ సమయంలో పి.డబ్ల్యు.1ను విచారించడం అయినది. ఫిర్యాది తరపున పి.1 నుండి పి.6లను మార్క్ చేయడం జరిగింది. ముద్దాయి తరపున ఎటువంటి మౌఖిక లేదా దస్తావేజు పూర్వక సాక్ష్యాన్ని ఉదహరించలేదు.

5. మౌఖిక మరియు దస్తావేజు పూర్వక సాక్ష్యాలు లేనందున, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ యొక్క సెక్షన్ 138 క్రింద నేరం చేసిన దోషిగా ముద్దాయి,కనబడనందున అతనిని విడుదల చేయడమైనది. దీనితో కలత చెంది, 1 అదనపు సెషన్స్ జడ్జి, ఖమ్మం వారి సమక్షంలో క్రిమినల్ అప్పీలు సంఖ్య.180/2014ను అప్పీలుదారు–ఫిర్యాది దాఖలు చేసెను.నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ సెక్షన్ 138 క్రింద ముద్దాయి నేరానికి పాల్పడిన దోషిగా అదనపు సెషన్స్ జడ్జి, వారు కనుగొని శిక్ష విధిస్తూ, రూ.1,20,000/– జరిమానాను చెల్లించాలని తీర్పు ఇచ్చిరి. అలా చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ కారాగార శిక్షను విధించిరి.సదరు జరిమానా మొత్తం అయిన రూ.1,00,000/– నష్ట పరిహారంగా ఫిర్యాదికి ఇవ్వాలని ఆదేశించడమైనదిసదరు తీర్పుతో తృప్తి చెందని ఫిర్యాది, ఈ అప్పీలును దాఖలు చేసెను.

6. అప్పీలుదారు కోసం విద్యావంతుడైన న్యాయవాది తన వాదనలో, దిగువ అప్పీలేట్ కోర్టువారు నిందితునికి రెండు సంవత్సరములు జైలు శిక్షను విధించాలని మరియు చెక్ లో వ్రాసిన సొమ్ముకు రెండింతల సొమ్మును ఫిర్యాదికి నష్ట పరిహారముగా ఇవ్వవలెనని పేర్కొనేను మరియు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ సెక్షన్ 138 క్రింద శిక్ష విధించిన అన్నీ కేసులలోనూ జరిమానా సొమ్మును సరిపోయే చెక్

సొమ్ముతో పాటు వడ్డీని కూడా దీనికి పర్యవసానముగా వసూలు చేయవలెనని పేర్కొనెను.

7. వాదనలను విని రికార్డులోని సాక్ష్యములను వివరముగా పరిశీలించితిని.

8. నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ యొక్క సెక్షన్ 138 క్రింద 2వ ప్రతివాదిపై దోషారోపణను రికార్డులోని అంశాలు తెలియచేయుచున్నవి. విచారణ కోర్టు అతనిని విడుదల చేయగా, దిగువ అప్పిలేటు కోర్టు రూ.1,20,000/- జరిమానా చెల్లించవలెనని, ముద్దాయికి శిక్ష విధించెను. సదరు జరిమానా మొత్తంలో రూ.1,00,000/-ను నష్టపరిహారంగా ఫిర్యాదికి చెల్లించాలని ముద్దాయిని , దిగువ అప్పీలులేట్ కోర్టు ముద్దాయికి విధించవలసినంత శిక్షను విధించలేదని ఫిర్యాది ఈ అప్పీలును దాఖలు చేసెను.

9. ఈ సందర్భములో , నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్,సెక్షన్ 138 లోని సంబంధిత, అంశాలు ఈ క్రింది విధంగానున్నవి.

> ఒక వ్యక్తి తన బ్యాంక్ ఖాతాలోని తన సొమ్మునుండి వేరొక వ్యక్తికి చెక్ ద్వారా పూర్తి సొమ్మును లేక కొంతభాగమును తన అప్పుతీర్చుటకో లేక బాధ్యత నుండి విముక్తి పొందుటకో బెంకర్ కు ఇచ్చినప్పుడు సరిపడా సొమ్ము అతని అకౌంట్ లో లేనందుననూ లేక బ్యాంక్ వారితో చేసుకొన్న ఒప్పందము ప్రకారము ఏర్పాటు చేసికొన్న చెల్లింపు సొమ్ము కంటే ఉన్న సొమ్ము కంటే ఎక్కువ చెల్లింపు కొరకు చెక్ ఇచ్చినప్పుడు అట్టి చెక్ చెల్లదు. ఆ కారణముచే ఈ చట్టంలోని ఇతర ఏ ఒక్క నిబంధనకు లొంగకుండా, అట్టి వ్యక్తి నేరస్థుడిగా తలంచి, అతనికి రెండు సంవత్సరముల కాలము జైలు శిక్ష విధించవలెను లేక చెక్ లో వ్రాసిన సొమ్ముకు రెండింతల సొమ్మును జరిమానాగా విధించవలెను లేక రెండు శిక్షలను విధించవలెను.

10. పై నిబంధనను బట్టి, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్, సెక్షన్ 138 క్రింద నేరానికి పాల్పడిన ముద్దాయి రెండు సంవత్సరాలకు విస్తరించదగు కారాగార శిక్ష లేదా చెక్ మొత్తం కన్నా రెండింతలు సొమ్మును జరిమానాగా విధించవలెను లేదా పై

రెండు శిక్షలను విధించాలని స్పష్టమయింది.నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ ,సెక్షన్ 138 ప్రకారం, రెండు సంవత్సరముల కారాగారం, చెక్ మొత్తంలో రెండు రేట్లు ముద్దాయి చెల్లించాలనే తప్పని సరి నియమము లేదు.అందువల్ల, ఈ కోర్టు అప్పీలుదారు తరపు విద్యావంతుడైన న్యాయవాది యొక్క వాదనను అంగీకరించదు.

**11.** 11. కేసు లోని వాస్తవాలు, పరిస్థితులను మరియు , దిగువ అప్పీలేటు కోర్టు కనుగొన్న అంశాలను పరిగణించిన మీదట అప్పీలులోని, తీర్పులో జోక్యము చేసికొనుటకు ఈ కోర్టు మొగ్గు చూపుట లేదు.

**12.** 9. తదనుసారంగా, క్రిమినల్ అప్పీలు కొట్టివేయబడినది. పర్యవసానముగా, వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే, వాటిని కొట్టివేయబడతాయి.

*న్యాయమూర్తి, రాజా ఎలంగో*

తేదీః 12 ఆగస్టు, 2016